TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్న ప్రచురితమవుతున్న ప్రముఖ దినపత్రిక తెలంగాణవాణి ప్రజల, పాఠకుల మన్ననలు పొందింది.

1, ఉమ్మడి జిల్లా బ్యూరో ఇంఛార్జీలు
2, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
3, నియోజకవర్గ ఇంఛార్జీలు
4, మండల రిపోర్టర్లు

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును

సంప్రదించాల్సిన నంబర్లు

9441558369, 9182328292, 9912758107

సంపుటి: 15 సంచిక:143 ఎడిటర్: జేరిపోతుల సంపత్ కరీంనగర్ ,హైదరాబాద్ శుక్రవారం 11-07-2025 పేజీలు :8 వెల,రూ : 2.00

## తెలంగాణ క్యాబినెట్

# సంచలన నిర్ణయం





**-పంచాయతీ రాజ్ చట్ట సవరణకు ఆమోదం**
**-బీసీలకు రాజకీయంగా 42శాతం రిజర్వేషన్లు**
**-రెండు ప్రయివేట్ యూనివర్సిటీలకు అనుమతి**
**-సెయింట్ మేరీ, అమిటీ వర్సిటీలకు గ్రీన్ సిగ్నల్**
**-తెలంగాణకు 50శాతం సీట్లు ఇవ్వాలని ఒప్పందం**

హైదరాబాద్, జులై 10 (తెలంగాణ వాణి)

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) వారికి 42 శాతం రిజర్వేషన్లు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ఆయన వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉండటంతో, ఈ బీసీ కోటా అంశం వేగంగా ముందుకు కదిలింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 19 క్యాబినెట్ సమావేశాలు నిర్వహించిందని, ఈ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి, 321 అంశాలకు ఆమోదం తెలిపినట్లు మంత్రులు వివరించారు. క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాల్లో 96 శాతం ఇప్పటికే అమలు చేశామని పేర్కొన్నారు, ఇది ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, వేగానికి నిదర్శనంగా అభివర్ణించారు. ఇకపై ప్రతి రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తదుపరి సమావేశం ఈ నెల 25న జరగనుందని వెల్లడించారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో రెండు విద్యా సంస్థలైన అమిటీ, సెంచరీ రిహాబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్‌లను విశ్వవిద్యాలయాలుగా మార్చే బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ కొత్త యూనివర్సిటీల్లో తెలంగాణ విద్యార్థుల కోసం 50 శాతం సీట్లు కేటాయించాలనే నిబంధనను కూడా పొందుపరిచారు. దాంతో స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎక్కువ అవకాశాలు లభిస్తాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులకు సంబంధించి జాతీయ జలసంరక్షణ సంస్థ , విజిలెన్స్ నివేదికలపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. ఈ నివేదికలు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తి చూపిన నేపథ్యంలో, ప్రాజెక్టు భద్రత, నిర్వహణపై లోతుగా సమీక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఈ బ్యారేజీలను నిర్మించిందని, క్యాబినెట్ ఆమోదం లేకుండానే నిర్మాణం జరిగిందని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అంశంపై మరింత పారదర్శకత కోసం అప్పటి క్యాబినెట్ సమావేశాల మినిట్స్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు. సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, గోశాలల నిర్మాణం, మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు వంటి పలు ఇతర అంశాలపై కూడా చర్చించారు. రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తిచేశామని మంత్రులు వెల్లడించారు. రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనగా, బీసీల జనాభా 46.25 శాతంగా నమోదైనట్లు గత నివేదికలు సూచిస్తున్నాయి. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ

# ఆగమవుతుంది

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత




2లో

కొత్తగూడెం, జులై 10 (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్రం గాడిన పడే సమయంలోనే కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిందని, దీంతో మళ్లీ మన అస్థిత్వం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జై తెలంగాణ అనని వ్యక్తి

## ఎసిబికి చిక్కిన నిమ్జ్ అధికారులు

సంగారెడ్డి, (తెలంగాణ వాణి):

జిల్లాలో అవినీతి నిరోధక శాకు రెండు పెద్ద అవినీతి తిమింగళాలు చిక్కాయి. గురువారం జహీరాబాద్ లోని నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాను ఫ్యాక్చరింగ్ జోన్(నిమ్జ్) అధికారులు ఎసిబి వలలో పడ్డారు. నిమ్జ్ డిప్యూటీ- కలెక్టర్ రాజు, డిప్యూటీ- తహసీల్దార్ సతీశ్ లు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు-బడ్డారు. భూసేకరణ పరిహారం చెక్కులు ఇచ్చేందుకు లంచం అధికారులు డిమాండ్ చేయడంతో బాది తరులు ఎసిబిని ఆశ్రయించారు. దీంతో పక్క ఎ÷-లాన్ ప్రకారం.. బాధితుల నుంచి 65 వేల రూపాయలు లంచంగా తీసుకుంటు-ండగా అధికారులు రాజు, సతీశ్ లను ఎసిబి పట్టు-కుంది. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎసిబి అధికారులు విచారిస్తున్నారు.

# చైనాలో అధికార మార్పిడి తప్పదా

## ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ



బీజింగ్,జూలై10 (తెలంగాణ వాణి)

):చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరం దుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి హాజరు కాకపోవడం ఈ అను మానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి.చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో

2లో

## భద్రాద్రి అభివృద్ధికి

# చర్యలు ఏవీ

## దృష్టి సారించని మంత్రి తుమ్మల

భద్రాద్రి,జూలై10 (తెలంగాణ వాణి):

యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో మంత్రి తుమ్మల అధికారులతో చర్చించారు. పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా మళ్లీ తెరపైకి వచ్చారు. ఈ క్రమంలో ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రిలాగా కాకాపోయిన కొంతయినా చేసి భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రినిపర్యాటకకేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

# రుణంపైనే ఆధారపడ్డ రైతన్నలు

## సకాలంలో రుణాలు అందక తంటాలు

కరీంనగర్, (తెలంగాణ వాణి)

పంటరుణాల పంపిణీలో జగిత్యాల జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా నిబంధనల ప్రకారం పంటరుణం తీసుకునే ప్రతిరైతుకు కిసాన్‌క్రెడిట్ కార్డును ఇవ్వాలి. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకాలంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమితి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరిరికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలుండాలి.

# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద



## మూడు గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలం, (తెలంగాణ వాణి)

కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్ కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎ÷-లో సాగుతుంది. నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళు తున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202 టిఎంసిల మేర నీరు నిలువ ఉంది. అడుగులలో 885 అడుగులకు గాను 882.70 అడుగులలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో ఇంతే స్థాయిలో నీటిని నిలువ ఉంచుతూ శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా గేట్లు- తెరుస్తూ మూస్తూ వస్తున్నారు. గురువారం మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు- ఇదే మోతాదులో కృష్ణా బేసిన్ కు వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు- అధికారులు అంచనా వేస్తున్నారు.

RNI NO.APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం 11 జులై 2025

## ఓకే సినిమాగా బాహుబలి విడుదల

### అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం

హైదరాబాద్,జూలై10 (తెలంగాణ వాణి)

బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' –టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు– ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా,. అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు– మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## జగన్మోహన్ రావు తదితరులకు రిమాండ్

హైదరాబాద్,జూలై10 (తెలంగాణ వాణి)

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్ష ఎన్నికలో అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో పాటు మరో నలుగురికి మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. వారిని అరెస్టు చేసినట్లు సీఐడీ గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, సునీల్, రాజేందర్ యాదవ్, కవితకు వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలు సృష్టించినట్లు సీఐడీ ఆరోపిస్తోంది. గౌలిపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌కు అందించారు. ఆ పత్రాలను ఉపయోగించి జగన్మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడైనట్లు సీఐడీ చెబుతోంది. అలాగే అవినీతి కూడా జరిగినట్లు తేల్చింది. ఈ క్రమంలో వీరికి కోర్టు రిమాండ్ విధించింది. నలుగురిని చర్లపల్లి జైలుకు తరలించగా, కవితను చంచల్‌గూడా మహిళా జైలుకు తరలించారు.

## భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు

బెంగళూరు,జూలై10 (తెలంగాణ వాణి)

ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దారుణానికి తెగించాడు. తన భార్య మెడపై కాలుతో తొక్కి చంపేశాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాసపూర్‌లో పద్మజ–హరీష్ కుమార్ అనే దంపతులు నివసిస్తున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుండగా భార్య ఓ ప్రైవేటు– కంపెనీలో జాబ్ చేస్తోంది. హరీష్ గత కొన్ని నెలల నుంచి జాబ్ మానేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. దంపతుల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. షాపింగ్‌కు వెళ్లొచ్చిన భార్యతో భర్త గొడవకు దిగాడు. దంపతులు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్య గొంతునులిమిన నెట్టేశాడు. ఆమె కిందపడిన వెంటనే మెడపై కాలుతో తొక్కడంతో ఊపిరాడక భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నెల్లూరుకు దాడు సంస్కృతి పరిచయం

### తానెక్కడికీ పారిపోలేదని..నెల్లూరులోనే ఉన్నా

### ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై నల్లపురెడ్డి విమర్శలు

నెల్లూరు,జూలై10 (తెలంగాణ వాణి):

నెల్లూరుకు కూడా దాడుల సంస్కృతి తీసుకుని వచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మరోసారి విమర్శలు చేశారు. డబ్బుందన్న అహంకారంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇలాంటి దాడులు చేయిస్తుందన్నారు. దాడులు చేసే సంస్కృతిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లాకు పరిచయం చేశారని విమర్శించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని, ఇప్పుడే వచ్చి అరెస్టు చేసుకోవచ్చన్నారు. తాను నెల్లూరు వదిలి వెళ్లి ఎక్కడో దాక్కున్నట్లు చెప్పడం హాస్యాస్పదం అని ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. 'నాది నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి బ్లడ్. భయపడటం మా బయోడేటాలోనే లేదు. కేసులకు, అరెస్టులకు భయపడే మనస్తత్వం నాది కాదు. నేను నెల్లూరు వదిలి వెళ్లి ఎక్కడో దాక్కున్నట్లు– ప్రచారం చేస్తున్నారు. చేతికి నొప్పి ఉంటే చెన్నైలోని చికిత్స చేయించుకుని వచ్చా. ఆస్పత్రికి వెళ్తే.. నేను పారిపోయినట్లు– ప్రచారం చేశారు. ప్రసన్న కాళ్లు, చేతులు కట్టేసి.. తన కాళ్ల కింద పడేయ్యమని ప్రశాంతి రెడ్డి చెప్పారట. నేను ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా, ఎవరొస్తారో రండి. మా ఇంటిపై దాడికి వచ్చిన వారి వీడియోలు ఉన్నాయి. పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని ప్రసన్న కుమార్ రెడ్డి కోరారు. కోవూరు నియోజకవర్గం పడుగుపాడులో జరిగిన వైసీపీ సమావేశంలో టీ–డీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తిగత దూషణలు చేశారు. ప్రసన్న వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఖండించారు. ఎమ్మెల్యే ప్రశాంతి నెల్లూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ప్రసన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మరుసటి రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రసన్న నివాసంపై దాడికి పాల్పడ్డారు. ఇంటిలోని ఫర్నీచర్ సహా పలు కార్లు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

---------------------

## నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం



నోయిడా,జూలై10 (తెలంగాణ వాణి)

నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు– అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## గురుగ్రామ్‌లో కుంభవృష్టి

### రహదారులు జలమయం..ఇంటికే పరిమితమైన జనం

న్యూఢిల్లీ, (తెలంగాణ వాణి):

భారీ వర్షాలతో గురుగ్రామ్ జలమయం అయింది. పలు ప్రాంతాలలో మోకాలి లోతు నీళ్లు నిలిచాయి. దీనితో వేలాది మంది ఇళ్లకు పరిమితం కావల్సి వచ్చింది. గురువారం గురుగ్రామ్‌లో అధికారులు జాగ్రత్త చర్యలకు సూచనలు వెలువరించారు. కార్పొరేట్ ఆఫీసులు, ప్రైవేటు– సంస్థల ఉద్యోగులు ఇంటి నుంచే పనికి దిగారు. ఈ ఆకాశహార్మాల నగరంలో అనేక చోట్ల నీరు నిలిచిపోయింది. ట్రాఫిక్ ఆగింది. నగరపు దక్షిణ ప్రాంతపు రహదారిపై బీరు సీసాలతో వెళ్లుతున్న ట్రక్కు గుంతలు పడ్డ రోడ్డులో కూరుకుపోయింది. దీనితో బీరు బాటిల్స్‌ను రక్షించుకునేందుకు డ్రైవర్ ప్రయత్నించాల్సి వచ్చింది. ఘటనలో ఎవరూ గాయపడలేదు. ప్రాంతానికి చేరుకున్న క్రేన్ సాయంతో అతి కష్టం మీద ట్రక్కును పైకి లాగారు. పలు స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. కొన్ని ప్రైవేటు– విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాయి. బుధవారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో వర్షం ఆరంభం అయింది. రాత్రింతా పడుతూనే ఉంది. 12 గంటల వ్యవధిలో నగరంలో 133 మిమిల వర్షపాతం రికార్డు అయిందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రాంతానికి ఐఎండి ఆరంజ్ అలర్ట్ వెలువరించింది. ఇక్కడి జాతీయ రహదారులలో ఆరు ఏడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయింది. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదని, అందుకే పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయని నగర ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. దుస్థితిని తెలిపే ఫోటోలను పెట్టారు. హర్యానాలోని ఇతర ప్రాంతాలు అంబాలా, హిసార్, కర్నాల్ , రొహతక్ , భివానీలలో కూడా భారీ వర్షాలు పడ్డాయని అధికారులు తెలిపారు.

## పెన్షన్ డబ్బుల కోసం కిరాతకం

### తల్లిని బండరాయితో మోది హత్య



నిజామాబాద్,జూలై10 (తెలంగాణ వాణి)

పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ పోలీసులకు ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ

# ఆగమవుతుంది

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



కొత్తగూడెం, జులై 10 (తెలంగాణ వాణి)

తెలంగాణ రాష్ట్రం గాడిన పడే సమయంలోనే కాంగ్రెస్ చేతిలోకి వెళ్లిందని, దీంతో మళ్లీ మన అస్థిత్వం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జై తెలంగాణ అనని వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని, అవినీతి చక్రవర్తి– అసమర్థ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా? అని ఆమె ప్రశ్నించారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన జాగృతి సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత సీఐటీయూ జిల్లా నాయకుడు, ఉద్యమ కెరటం జి.వీరన్న, వివిధ సంఘాల నాయకులకు జాగృతి కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఎన్నికల్లో మహిళలకు, దివ్యాంగులకు, యువతకు, విద్యార్థులకు, వృద్ధులకు ఒకరేమిటీ అందరికీ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువే ఇస్తామని, అబద్ధపు, మోసపు మాటలు మాట్లాడి హామీలు, గ్యారెంటీలు ఇచ్చి ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయకుండా, దేవుళ్ల మీద ఒట్టు వేస్తూ సీఎం రేవంత్ రెడ్డి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, దివ్యాంగులకు రూ.8 వేల పెన్షన్, ఇతర పింఛన్‌దారులకు రూ.4 వేలు ఇస్తానని, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా తులం బంగారం ఇస్తానని హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ యావత్తు తెలంగాణ సమాజాన్ని మోసం చేసిన మోసగాడు రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. అడగకుండానే రైతులకు రైతు బంధు, రైతు బీమా ఇచ్చిన కేసీఆర్, అడిగినా ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతూ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న సీఎంకు రానున్న రోజుల్లో ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు వ్యవసాయం పండుగ అయితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో దండగలా మారిందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చర్చకు రమ్మంటే తోకముడిచి జారుకున్నట్లు తెలిపారు. సెక్రటేరియట్ వాస్తు బాగలేదని, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులతో, అధికారులతో సమావేశాలు పెడుతున్న సీఎంను తాను ఒకటే అడుగుతున్నానన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే చర్చ పెడుదామని, నిజంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తే చర్చకు సిద్ధపడాలని ఆమె సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీతో సమావేశాలు పెట్టి హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, లేకుంటే ప్రజలే ఈ ప్రభుత్వ భరతం పడతారని హెచ్చరించారు. సింగరేణిలో కార్మికుల సంక్షేమం, హక్కులు గాలికి వదిలేశారని, ఆనాడు కేసీఆర్ డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి సంస్థను కాపాడుకుంటే నేడు సమస్యలు పట్టనట్లుగా వ్యవహరిస్తూ, బొగ్గు గనులను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని, ప్రైవేట్ పరం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఐటీసీ కర్మాగారం వల్ల కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని, ముగ్గురు మంత్రులు ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామాలను (యటపాక, కన్నాయిగూడెం, గుండాల, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం) తిరిగి తెలంగాణలో కలుపాలని కవిత అన్నారు. ఈ అంశంపై ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి లేఖలు రాస్తున్నట్లు తెలిపారు. ఆ ప్రాంత ప్రజల సమస్యలు అర్థం చేసుకుని తిరిగి భద్రాచలంలో విలీనం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, అస్థిత్వం కోసం కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని అందుకే జాగృతిని బలోపేతం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవితకు కొత్తగూడెం జిల్లా జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. విద్యానగర్ నుంచి బైక్ ర్యాలీతో యువకులు స్వాగతం పలుకగా పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆమె నివాళులర్పించారు. అనంతరం కోయ, లంబాడీ నృత్యాలతో, కోలాటం, డప్పు వాయిద్యాల నడుమ టపాకులు కాల్చుతూ బతుకమ్మలతో స్వాగతం పలికారు. బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి సమర్పించారు. రోడ్డుకిరువైపులా ఉన్న విద్యార్థులు, యువతీయువకులను చూస్తూ అభివాదం చేస్తూ ఆమె ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి, జిల్లా అధ్యక్షురాలు పవన్, గోపు సదానందం, ఎండి.హుస్సేన్, బుద్ధి మధుసూదననావు, భూపతి శ్రీనివాస్, రవి, శ్రీనివాసరావు, ఇర్ఫాన్, టీబీజీకేఎస్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ కాపు కృష్ణ, రాజేంద్రప్రసాద్, రెంటపల్లి మాధవీలత, సింధు తపస్విని, మధుబాబు, ప్రసాద్ గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.



## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం


### మలేరియా,డెంగ్యూల ప్రభావం

శ్రీకాకుళం,జూలై10 (తెలంగాణ వాణి)

యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గు న్యా, మెదడువాపు, ఫైలేలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, కరోనా నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, బౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాదితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. వర్షాకాలంలో వాగులు, వంకలు దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.

----------------

## గురువు అంటే జ్ఞాన ప్రసాదం !



### ( ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,జూలై10 (తెలంగాణ వాణి)

గురు పౌర్ణమి.. అంటే జ్ఞానాన్ని ప్రసాదించే గురువులకు కృతజ్ఞతగా జరుపుకునే పవిత్ర పండుగ. భారతీయ సనాతన ధర్మంలో తల్లి, తండ్రి తర్వాత అత్యంత గౌరవనీయ స్థానం గురువుకే దక్కుతుంది. తల్లిదండ్రుల వద్ద మనం కేవలం కొన్ని విషయాలు మాత్రమే నేర్చుకుంటాం కానీ, మిగిలినదంత గురువు దగ్గరే ఎక్కువగా నేర్చుకుంటాం. అందుకే గురువును.. 'గురు బ్రహ్మ.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః' అని కొనియాడుతారు.మనిషి ఎంతగా పాజిటివ్ థింకింగ్ చేస్తే..మన శరీంరంలోని అవయవాలు అంతగా అనుకూలంగా ప్రతిస్పందిస్తాయి. లేకంటే వ్యతిరేక దిశలో పనిచేస్తాయి. ఇది అనుభవంతో పాటు, ఆచరణలో తెలుసుకున్న విషయాలు. ఇవన్నీ కూడా మనకు విద్యద్వారా గురువు తెలియచేస్తారు. కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ కూడా మన ఆరోగ్యాన్ని దెబ్బతీసే శత్రువులు. సంవత్సరాలుగా ఇవి మనలోనే ఉంటే... మనం శరీరం మందులకు లొంగని వ్యాధిగా తయారవుతుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటే వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. గురువులు మనలను సన్మార్గంలో నడిపించే చోదకశక్తి వంటివారు. 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటాం...కానీ మనం రోజూ కొద్దికొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతిరోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి. అప్పుడే స్వస్థత చేకూరుతుంది.



## అటవీ సంపదను పునరుద్దరణకు చర్యలు

### ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి

### అప్పడే లక్ష్యం చేరుకోగలం

ఆదిలాబాద్,జూలై10 (తెలంగాణ వాణి)

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. ఆదిలాబాద్ జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్కల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని అటవీ అధికారులు తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు.

---------------

RNI NO.APTEL/2012/63127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం 11 జులై 2025

## షిరిడి సాయి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు.



డోర్నకల్, జులై 10 తెలంగాణ వాణి పత్రిక:-
డోర్నకల్ పట్టణ కేంద్రం సుభాష్ స్ట్రీట్లోని షిరిడి సాయి ధ్యాన మందిరంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా ధ్యానం మందిరంలో వేకువజము నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని షిరిడి సాయిబాబా ని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ భాషబోయిన రఘు సాయి మాట్లాడుతూ డోర్నకల్ పట్టణ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ షిరిడి సాయి ధ్యాన మందిరంలో తెల్లవారుజామున నగర సంకీర్తన, కాగడ హారతి, 108 కలశముతో అభిషేకం, మంత్రపుష్పం, మంగళ నిరాజ్యములు,అలంకరణ, అర్చనలు,సామూహికంగా సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు, మధ్యాహ్న హారతి అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం పట్టణంలోని పూరవీధులలో స్వామివారి ఊరేగింపు, సంధ్యా హారతి,పవళింపు సేవలు షిరిడి సాయి ధ్యాన మందిరంలో నిర్వహించి గురు పౌర్ణమి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సాయిబాబా వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త భాషబోయిన రఘు సాయి కావ్య, భాషబోయిన శ్రవణ్ మౌనిక,భాషబోయిన శ్రీకాంత్ అనూష, కందరబోయిన శ్రీనివాస్ సరళ, భాషబోయిన నాగమణి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి చీఫ్ నరపరాజు రామ్ చందర్ రావును కలిసిన మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్



చిట్యాల జులై 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన రామచందర్ రావును చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నాయకత్వంలో బిజెపి బృందం బుధవారం రోజున హైద్రాబాదులోని రామచందర్ రావు నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి గ్రామస్థాయి నుండి బిజెపిని పటిష్టం చేయాలని బుర్ర వెంకటేష్ గౌడ్ కు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుని వలె పని చేయాలని కోరారు.

## బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య



చౌటుప్పల్, జులై 9 (తెలంగాణ వాణి విలేకరి)
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామ నివాసి తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య ముదిరాజ్ ను నియమించడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని తెలుపుతు ఇట్టి ఎన్నికకు సహకరించిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న , తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్, రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు జేట్ట కృష్ణ గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ



రామకృష్ణాపూర్, జూలై 10 (తెలంగాణ వాణి):
క్యాతన పల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారంతో 56 మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు తవక్కల్ విధ్యాసంస్థల అధినేత,నాయకుడు అబ్దుల్ అజీజ్,గాండ్ల సమ్మన్న మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి ల చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ..గురుపౌర్ణమి సంధర్భంగా యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ మంచి కార్యక్రమాన్ని చేయడం హార్షనీయమైన గత 8 సంవత్సరాలుగా రామకృష్ణాపూర్ పట్టణంలో యువత జనం సభ్యులు సేవలు చేస్తున్నారనీ భవిష్యత్ లో కూడా ఇంకా ఎక్కువ మంది సేవలు చేయాలని సంస్థ సభ్యులనీ అభినందించారు.యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు రమాదేవి శోభ నాయకులు గూడ సత్యం,కోక్కుల సతీష్, సంగ రవి యాదవ్, భాస్కర్ యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి,కార్యదర్శి కరుణాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కొత్తగూడెం, జులై 10 (తెలంగాణ వాణి)
కొత్తగూడెం కూలిలైన్ ప్రభుత్వ పాఠశాల ఎస్.ఎస్.సి బ్యాచ్ 1987-88లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పి.ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించిచారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్టీవి రామానుజా చార్యులు, పి ఉషారాణి, సంధ్యారాణి, పూర్వ ఎస్ఏ సుధావల్లి (హిందీ) లను సత్కరించి సన్మానం చేశారు. అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. 37 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం ఉందని సన్మానం పొందిన ఉపాధ్యయులు ఆనందం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాగితపు విజయ్ కుమార్, విజయగిరి రాంబాబు, మసూద్, కాల్వ శ్రీను, శివరాములు, షఫీవుర్ రహమాన్, మోతకూరి వెంకటేశ్వర్లు, గోపికృష్ణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ జన చైతన్య యాత్రకు ఘన స్వాగతం

బాలానగర్:జులై 10 (తెలంగాణ వాణి ప్రతినిది)
విశ్వ బ్రాహ్మణ జన చైతన్య యాత్ర గురువారం మండల కేంద్రానికి చేరుకుంది.కాగ మండలంలోని విశ్వబ్రాహ్మణులు ఘనస్వాగతం పలికారు.స్థానిక సంస్థగత ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని అన్ని పార్టీలు ప్రాధాన్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాధవచారి ఆంజనేయచారి చక్రం చారి శ్రీనివాసాచారి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు



తాడ్వాయి/ములుగు జూలై 10 ( తెలంగాణ వాణి):
జులై 10 గురువారం ములుగు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కే వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత చదువుల వలన విద్యార్థులు తన కలలను సహకారం చేసుకోవచ్చని అన్నారు. ఈ విషయాల గురించి మీతో చర్చించడానికి ఈరోజు ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎస్ ఎం యాదవ్ మోటివేషనల్ స్పీకర్ను ఆహ్వానించామన్నారు . పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎం యాదవ్ ను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఎస్ఎం యాదవ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ,భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిగమించవచ్చని వారు అనుకున్న లక్ష్యాలు సాధించడానికి విద్య ఎంతో గానో తోడ్పడుతుందని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, భక్తిశ్రద్ధలతో, సమయానికి అనుకూలంగా చదువుపై ధ్యాస పెట్టడం వలన భవిష్యత్తును మార్చుకునే శక్తి తనకే ఉంటుందని అన్నారు. ప్లానింగ్, శ్రద్ధ ,పట్టుదల విద్యార్థి ఉన్నతికి దోహదపడతాయన్నారు. గొప్ప గొప్ప సైంటిస్టులుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఇలా అనేక రంగాలలో ఎంతోమంది మహనీయుల యొక్క జీవితాలను ఉదాహరణగా చెప్పారు. ఈ మోటివేషన్ను విద్యార్థిని, విద్యార్థులు శ్రద్ధగా ఆలకించి స్పీకర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి ఎస్ఎం యాదవ్ స్పీకర్ ను ప్రధానోపాధ్యాయుడు కే వినోద్ కుమార్ , ఆదిరెడ్డి , వీరనారాయణ, ఖలీల్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు సాల్వతో సన్మానించారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు.

### విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి.



హుస్నాబాద్ జూలై 10(తెలంగాణ వాణి ఆర్ సి)
సిద్దిపేట జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇంత దారుణం జరుగుతుంటే విద్యా శాఖ అధికారులు నిద్ర మత్తులో ఉన్నారా అని ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ ఒక ప్రకటనలో ఆరోపించారు.సిద్దిపేట జిల్లా లో ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు తగ్గించాలని, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ డిమాండ్. బాధిత తల్లి దండ్రులతో కలసి సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఆఫీస్ ముట్టడికైన సిద్ధం అని అన్నారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు నర్సరీ,ఎల్కేజీ యూకేజీ ఫస్ట్ క్లాస్ విద్యార్థులకే ఒక విద్యా సంవత్సరానికి తల్లిదండ్రుల వద్ద దాదాపు యాభై వేల వరకు ఫీజులు వసూలు చేయడం దారుణం అన్నారు.భారత విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కిఈ జిల్లా లో ప్రయివేటు స్కూల్ల మాఫియా ఇంకా విచ్చల విడిగా కోరలు చాచి విజృంభిస్తుంటే విద్యా సంస్థలలో పాఠ్యపుస్తకాలు విక్రయించ కూడదని నిబంధనలు ఉన్నా పట్టించుకోకుండా పాఠ్యపుస్తకాలు అధిక రేట్లకు అమ్ముతున్నారు, విద్యార్థులు వేసుకునే డ్రెస్సులను సైతం విక్రయిస్తున్నారు,పాఠశాలకు సంబంధించిన ఐడీ కార్డులను ఇతర సామాగ్రి సైతం అత్యధిక రేట్లకు అమ్మడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం మోపుతున్నారని,ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న టువంటి విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.గుర్తింపు లేని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

## రహదారులపై ఇసుక లారీలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు.

### ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ.



ములుగు/వాజేడు జూలై 10 (తెలంగాణ వాణి):
ఏటూరు నాగారం, వెంకటాపురం సర్కిల్ పరిధిలోగల 163వ జాతీయ రహదారి, ప్రధాన రహదారులపై ఇసుక లారీలు పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటూర్ నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ గురువారం పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. ఏటూర్ నాగారం నుండి టేకులగూడెం వరకు గల163వ జాతీయ రహదారి పై, చర్ల, పేరూరు వరకు గల ప్రధాన రహదారులపై లారీ డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లుగా తమ లారీలను రోడ్లపైన పార్కింగ్ చేయడం వలన వాహనదారులు, ప్రజలు, నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాగా గురువారం ధర్మవరం ఇసుక క్వారికి వెళ్ళు లారీలు రహదారి కి ఇరువైపులా నిలిపివేయడం వలన ట్రాఫిక్ జామైందని తెలిపారు. విషయం తెలుసుకున్న పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రమించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం అయినా లారీ డ్రైవర్లు మద్యం త్రాగి వాహనాలు నడిపిన, అతివేగంతో ప్రయాణించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సరసమైన ధరలకు సీబీఎస్సీ పాఠ్య పుస్తకాలు

### సింగరేణి పాఠశాలల్లోనే లభిస్తాయి

### ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్



కొత్తగూడెం సింగరేణి, జులై 10 (తెలంగాణ వాణి)
సింగరేణి కాలరీస్ హై స్కూల్ సెక్టార్-3 లో సీబీఎస్సీ అమలు చేస్తున్న కారణంగా ఆయా పాఠశాలలో విద్యను అభ్యసించి విద్యార్థినీ విద్యార్థులకు సర్సమైన ధరలకు పాఠ్యపుచుక లభిస్తాయని సింగరేణి కాల్ దిస్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. నర్సరీ నుండి గ్రేడ్ 5 కి ఏ పబ్లికేషన్స్ పాటించాలని సమగ్ర పరిశీలన చేసిన తర్వాత స్కై పబ్లికేషన్స్ వారి పాఠ్యపుస్తకాలను మంచి ప్రమాణాలతో తక్కువ రేటుకి అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై నిర్ధారణకి వచ్చిన తర్వాత సరైన నిర్ణయం తీసుకోమని స్కూల్ మేనేజ్మెంట్ కి చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్రింది ధరలకు అంగీకరించడం జరిగిందని వివరించారు.స్థానిక బుక్ సెల్లర్స్ ఈ ధరల కన్నా ఎట్టి పరిస్థితుల్లో ఎక్కువ ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్మకూడదని, అందుకు చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందని వివరించారు . కానీ అక్కడ స్థానిక బుక్ సెల్లర్స్ చాలా అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నట్టు సెక్రటరీ కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు . సీబీఎస్సీ పాఠశాలలో ప్రవేశం తీసుకున్న నర్సరీ నుండి గ్రేడ్ 5 విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తి వివరాలు తెలియజేయడం జరిగిందన్నారు. పైన పేర్కొన్న విధంగా ధరలకన్నా ఎక్కువ ధరలు చెల్లించరాదని తెలిపారు. ఎక్కువ ధరలు వసూలు చేస్తే స్కూల్ కరస్పాండెంట్ కి, సెక్రటరీ కార్యాలయానికి విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## 'ఆయిల్ పామ్' రైతులకు బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేత



నిజామాబాద్, జూలై 10
:(తెలంగాణ వాణి ప్రతినిధి)
జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా గురువారం బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేశారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతులకు ప్రీ యునిక్ కంపెనీ తరపున ఈ పత్రాలను అందించారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5600 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని, ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చేతికి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ సీటు సాధించిన విద్యార్థికి 10 వేల ఆర్థిక సహాయం అందజేత



కోటగిరి, జులై 10 (తెలంగాణ వాణి)
నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్ లో చదివి,జాతీయస్థాయిలో జేఈఈ మెయిన్స్ లో ప్రతి భని కనబరిచి ఐఐటీలో సీటు సాధించిన పూర్వ విద్యార్థికి శ్రీ వేద హై స్కూల్ యాజమాన్యం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసింది గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సై సునీల్ చేతుల మీదుగా ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఐఐటీలో జాతీయస్థాయిలో ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు దేశంలో కేవలం 17 ఐఐటి కళాశాలలు ఉండగా గ్రామీణ ప్రాంతానికి చెందిన మమత సీటు సాధించడం ఎంతో గొప్ప విషయం అన్నారు పాఠశాల స్థాయి నుంచి ఆమెకు నాణ్యమైన విద్యను అందించిన శ్రీ వేద పాఠశాల యాజమాన్యం ను ఆయన అభినందించారు. కోటగిరి ఉమ్మడిమండలాలలో ఇప్పటివరకు ఐఐటీ సీటు సాధించిన విద్యార్థులు లేకపోవడం శ్రీ వేద విద్యార్థినికి సీటు దొరకడం ప్రశంసనీయమన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు గురువులకు గౌరవం తెచ్చేలా ఉండాలని ఆయన సూచించారు. రాబోయే రోజులలో ఐఐటి విద్యను పూర్తి చేసుకున్న తర్వాత స్వగ్రామానికి ఈ ప్రాంతానికి ఉపయోగపడేలా మమత కృషి చేయాలని ఆయన కోరారు ఐఐటీ సీటు వచ్చేలా పాఠశాల స్థాయి నుంచి విద్యను అందించిన శ్రీ వేద ఉపాధ్యాయ బృందాన్ని యాజమాన్యంను అభినందించారు ధరావత్ మమతను శాలువా మెమొంటోద్దు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ వేద పాఠశాల డైరెక్టర్ తెల రవికుమార్ కరస్పాండెంట్ తెల్ల అక్షర మమత తల్లిదండ్రులు మిట్యా నాయక్ శాంతాబాయిలను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సాయి, పవన్, రమేష్, భీమ్రావు, మహేష్, గంగాధర్, నఫీజ్, చంద్రకళ, సంగీత, సురేఖ, గంగాసాగరి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులు వేధింపులు మానుకోవాలి



కోటగిరి, జులై 10 (తెలంగాణ వాణి)
కోటగిరి మండల పరిధిలో కేంద్రంలోనిగ్రామపంచాయతీ కార్మికులపై కార్యదర్శులు వేధింపులు మానుకోవాలని లేకపోతే పోరాటం తప్పదని సీఐటీయూ జిల్లా నాయకులు నన్నేసాబ్ అన్నారు. గురువారం కోటగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చందర్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల బకాయి వేతనాలు ఉండగా ప్రభుత్వం రెండు నెలల వేతనాలు మాత్రమే విడుదల చేసిందని మండిపడ్డారు. పూర్తిగా మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి లింగం, కోశాధికారి జాకీర్ హుస్సేన్, పోతంగల్ మండలాధ్యక్షుడు అర్జున్, నాయకులు రజిని, హన్మాండ్లు, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఉపసరించుకోవాలి



కోటగిరి, జులై 10 (తెలంగాణ వాణి)
మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటగిరి తాసిల్దార్ ఆఫీస్ ముందు సమ్మె నిర్వహించడం జరిగింది. అనంతరం ర్యాలీగా కోటగిరి బస్టాండ్ చేరుకొని రాస్తారోకో నిర్వహించడం జరిగింది మరియు కోటగిరి డిప్యూటీ తాసిల్దార్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కార్యక్రమాన్ని విదేశిస్తూ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ కార్మిక ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నా న్నాయని నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి కార్మికులను రోడ్డున పడేస్తుందని వాటిని వెంటనే ఉపసరించుకోవాలని సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు గడిచిన కార్మికులకు సంక్షేమ బోర్డు ఇప్పటివరకు పెట్టలేకపోవడం సూచనియమని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలు కొనసాగించాలని కార్మికులపై రుద్దుతున్నారని ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా నాయకులు నల్ల గంగాధర్ రాజు దత్తు సివిల్ సప్లై నాయకుడు ఎస్కే ఫారుక్ మధ్యాహ్న భోజన నాయకులు వీరేశం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు రాజేశ్వరి కార్యదర్శి లింగం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పర్జన లింగామని స్వప్న తదితరులు పాల్గొన్నారు

## కోటయ్య క్యాంప్, కోనాపూర్ లలో ఇందిరా మహిళా శక్తి సంబురాలపై కళాజాత ప్రదర్శనలు



వర్ని జూలై 10 (తెలంగాణ వాణి)
వర్ని మండలం కోటయ్య క్యాంపు, కమ్మర్పల్లి మండలం కోనాపూర్ గ్రామాలలో గురువారం ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమాలపై కళాజాత బృందాలు ప్రదర్శనలు నిర్వహించాయి. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా సాధికారత సంబురాలలో భాగంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.పద్మశ్రీల నేతృత్వంలో సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా తెలియజేశారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

## "మాజీ కౌన్సిలర్ దయాకర్ రెడ్డి ఇంట్లో విశాదం!"

### "తల్లి మరణాన్ని తట్టుకోలేక గుండె పోటో?మరోటో? కానీ దయాకర్ రెడ్డిది,అకాల మరణం! హఠాన్మరణం!!"



జనగామ జూలై 10(తెలంగాణ వాణి ప్రతినిధి)
గానుగుపహాడ్ గ్రామ వాస్తవ్యుడు జనగామ మాజీ కౌన్సిలర్ చారబుడ్ల రాందయాకర్ రెడ్డి,తీవ్ర అనారోగ్య పీడితురాలు, వయోవృద్ధురాలైన ఆయన తల్లి ఈరోజు ఉదయం అకాల మరణం చెందారు.అనుమానాస్పద స్థితిలో తల్లీ,కొడుకుల మృతి ఘటన జనగామలో కలకలం రేపింది.స్థానికుల వివరాల ప్రకారం,కాంగ్రెస్ సీనియర్ నేత చారబుడ్ల రాందయాకర్ రెడ్డి, ఆయన తల్లి గిర్నిగడ్డలోని తమ ఇంట్లో కొడుకుతో కలిసి అనుమానాస్పదంగా మృతిచెందారు.రాందయాకర్ రెడ్డి అవివాహితుడు,వివాధ రహితుడని,ప్రచారం ఉన్నది.గానుగుపహాడ్ లోని ఆయన తల్లి ద్వారా సంక్రమించిన ఇంటిలోని ఒక బాగాన్ని గ్రామ గ్రంథాలయానికి దానం చేసినట్లు తెలుస్తున్నది.పెద్దపటేల్ గా గానుగుపహాడ్ గ్రామ ప్రజలు పిలుచుకునే గ్రామ పోలీస్ పటేల్ రాంరెడ్డికి,రాందయాకర్ రెడ్డి స్వయానా బిడ్డ కొడుకు. సౌమ్యునిగా గుర్తింపు ఉన్న రాందయాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీలో కొనసాగే వాడు.ఆయన తండ్రి దివంగత లక్ష్మారెడ్డి ఉపాధ్యాయునిగా జనగామ,లింగాల ఘనపూర్,నర్మెట్ట, బచ్చన్నపేట,మద్దూరు తదితర ప్రాంత ప్రజలకు సుపరిచితుడు ఎవరితో ఎలాంటి శత్రుత్వం లేని,చీమకు కూడా హాని తలపెట్టని వ్యక్తిగా,అందరికి తలలో నాలుకలా ఉండే రాందయాకర్ రెడ్డి,ఆయన తల్లి అనుమానాస్పద మరణం ఆయన గురించి తెలిసిన వారి హృదయాలను కలచివేసింది.రాందయాకర్ రెడ్డికి ఒక అన్న కూడా కలడు.ఆయన హైదరాబాద్ లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తున్నది.ఈ ఘటనను గుర్తించిన స్థానికులు జనగామ పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నరు.ఈ హఠాన్మరణాలు గుండె పోటా?లేక మరోటా?పూర్తి వివరాలు పోలీస్ ల ధర్యాప్తులో తెలియవలసి ఉన్నది.ఆయన మరణం పట్ల అనేకమంది తీవ్ర సంతాపాన్ని, ప్రఘాడ సానుభూతిని ప్రకటించారు

## రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన వీర మహిళ పండా వరలక్ష్మి



దేవీపట్నం, జులై 10 (తెలంగాణ వాణి)
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం జనసేన వీరమహిళ పండా వరలక్ష్మి పోతురాజు బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ను సచివాలయం లో అయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.వరలక్ష్మి మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం లో నెలకొన్న పలు సమస్యలపై మనోహర్ కు వివరించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గం లో పోలవరం ప్రాజెక్ట్ నిర్వసితులు పడుతున్న కష్టాలతో పాటు పదకొండు మండలాలలో అస్తవ్యస్థంగా మారిన రోడ్ల పరిస్థితిపై మంత్రికి వివరించారు. మంత్రి దృష్టికి తీసుకెళ్లిన సమస్యలపై మంత్రి మనోహర్ సానుకూలంగా స్పందించి ఏజెన్సీ సమస్యలు త్వరతగతిన పరిష్కారం అయ్యేలా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు అని వరలక్ష్మి తెలిపారు

RNI NO.APTEL/2012/53127 తెలంగాణ వాణి తెలుగు దినపత్రిక The Voice of Telangana



# సిరీస్ పట్టేసింది

## చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు

## ఇంగ్లాండ్‌పై టీమ్ ఇండియా గ్రాండ్ విక్టరీ



భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్?లో మరో మ్యాచ్? మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు) రాణించారు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా దంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్?కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్‌ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్?లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్‌ఇండియా కమ్?బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్?పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో డర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

...........

# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..

మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20%×% మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్?కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్-టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరపున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది.హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది. వన్డేల విషయానికి వస్తే, 146 మ్యాచ్‌లలో 3943 పరుగులు సాధించింది. ఇందులో 6 సెంచరీలు, 19 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె అత్యుత్తమ వ్యక్తిగత స్కోరు 171 నాటౌట్. వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టింది.ఇక టీ20 ఫార్మాట్‌లో, 181 మ్యాచ్‌లలో 3639 పరుగులు చేసింది. ఇందులో ఒక సెంచరీ, 14 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20లలో 32 వికెట్లు కూడా తీసింది.టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ ఎంచుకొని 126 పరుగులు చేసింది. దీనికి బదులుగా భారత జట్టు 17 ఓవర్లలో కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. హర్మన్‌ప్రీత్ 26 పరుగులు చేసి భారత్ సిరీస్ గెలవడంతో సాయపడింది.నాల్గవ టీ20%×% లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 126 పరుగులు చేసింది. ఓపెనర్ సోఫీ దంక్లీ 19 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. బౌలింగ్‌లో భారత్ తరపున రాధా యాదవ్ అద్భుత ప్రదర్శన చేసింది. తన 4 ఓవర్ల స్పెల్‌లో కేవలం 15 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసింది. శ్రేయంక పాటిల్ కూడా రెండు కీలక వికెట్లను పడగొట్టింది.127 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన భారత్, స్మృతి మంధాన(32), షెఫాలీ వర్మ(31)లతో మంచి ఆరంభాన్ని పొందింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 25 బంతుల్లో 26 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 24 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, ఆరు వికెట్లు మిగిలి ఉండగానే, మూడు ఓవర్లు మిగిలి ఉండగానే విజయాన్ని ఖాయం చేసింది. ఈ విజయంతో భారత్ ఇప్పుడు సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో ఉంది. జూలై 12న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే చివరి టీ20%×% ఒక లాంఛనప్రాయంగా మారింది. దీని తర్వాత, రెండు జట్లు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌పై దృష్టి సారిస్తాయి.

.............

# సారాతో సందడి చేసిన శుభమన్

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది.క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది.వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చినప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్?తో కనిపించింది.శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.

.........................

# జగన్మోహన్ రావు ఎన్నికే పెద్ద మోసం

## వెలుగులోకి సంచనల విషయాలు

ఉచిత టిక్కెట్ల కోసం ఐపీఎల్ టీం సన్ రైజర్స్ పై బెదిరింపులకు దిగిన హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పుడు అసలు ఆయన హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఆయన ఎన్నికే చెల్లదన్న ఆరోపణలు వస్తున్నాయి. హెచ్సీఏ అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్రావు నకిలీ పత్రాలు సమర్పించినగా సీఐడీ అధికారులకు ఫిర్యాదు అందింది. శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించిన జగన్మోహన్రావు ఎన్నికల్లో పోటీ చేశారు. గౌలీపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ సి కృష్ణ యాదవ్ సంతకం ఫోర్జరీ చేశారు. కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత... ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్ రావుకు అందించారు. నకిలీ పత్రాలుతోనే %ఎజూ% అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్మోహన్ రావు ఎన్నికయినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే

%ఎజూ% నిధులు దుర్వినియోగం చేశారని జగన్ మోహన్ రావు పై అభియోగాలు ఉన్నాయి. నిధులు దుర్వినియోగంపై సిఐడి కి ఫిర్యాదు చేసిన టి సి ఏ అధ్యక్షుడు గురువారెడ్డి దర్యాప్తు చేయాలని కోరారు. ధరమ్ గురవా రెడ్డి ఫిర్యాదు ఆధారంగా, సీఐడీ 2025 జూన్ 9న భారతీయ శిక్షాస్మృతి (%ఞూజ%) సెక్షన్‌లు 465 (ఫోర్జరీ), 468 (మోసం కోసం ఫోర్జరీ), 471 (నకిలీ పత్రాలను ఒరిజినల్‌గా ఉపయోగించడం), 403 (ఆస్తి దుర్వినియోగం), 409 (పబ్లిక్ సర్వెంట్ చేత నేరపూరిత విశ్వాస విచ్ఛిన్నం), 420 (మోసం), 34 (సాధారణ ఉద్దేశంతో చేసిన చర్యలు) కింద కేసు నమోదు చేసింది. జగన్మోహన్ రావు, హెచ్‌సీఏ కోశాధికారి సి.జె. శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కంటేలతో కలిసి

నుమారు 2.32 కోట్ల రూపాయలను నిధులను అక్రమంగా ఉపయోగించినట్లు సీఐడీ దర్యాప్తులో తేలింది. జులై 9, 2025న జగన్మోహన్ రావు, శ్రీనివాసరావు, సునీల్ కంటే, రాజేంద్ర యాదవ్, కవితను సీఐడీ అదుపులోకి తీసుకుంది. జగన్మోహన్రావుకు కోశాధికారి శ్రీనివాసరావు సీఈవో సునీల్ సహకరించినట్లు ఆధారాలు లభించాయి. జగన్మోహన్రావు ,శ్రీనివాసరావు, సునీత్, రాజేంద్ర యాదవ్, కవిత అరెస్ట్ చేశారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ (%హా=ఎ%) ఫ్రాంచైజీ హెచ్‌సీఏ అధికారులపై బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్, అదనపు ఉచిత టికెట్ల డిమాండ్ ఆరోపణలు చేసింది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు, జగన్మోహన్ రావు కార్పొరేట్ బాక్స్ (%ఖీ%3)ను తాళం వేసి, 20 అదనపు ఉచిత టికెట్లను డిమాండ్ చేసినట్లు %హా=ఎ% ఆరోపించింది. %హా=ఎ% ఈ బెదిరింపులపై బీసీసీఐ , ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసింది, హెచ్‌సీఏ బ్లాక్‌మెయిలింగ్ విధానాలను అరికట్టాలని కోరింది. తెలంగాణ విజిలెన్స్ కమిషన్ నివేదిక కూడా %హా=ఎ% ఆరోపణలను ధృవీకరించింది, దీని ఆధారంగా సీఐడీ చర్యలు తీసుకుంది. రావు బీఆర్ఎస్ పెద్దలకు అత్యంత సన్నిహితులు. 2010లో అక్షర ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించాడు. హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో అధ్యక్షుడిగా, జనరల్ సెక్రటరీగా, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. హెచ్‌సీఏ చాలా కాలంగా వివాదాల్లో మునిగి తేలుతోంది. అజహరుద్దీన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చాయి.

................

# ఇంగ్లాండ్?ను తొలి సెషన్ లోనే దెబ్బకొట్టాడు

## లార్డ్స్ టెస్టులో టీమ్‌ఇండియాహవా

## ఇంగ్లాండ్ నడ్డి విరిచిన నితీశ్ కుమార్ రెడ్డి

లార్డ్స్ టెస్టులో టీమ్‌ఇండియా యువ ఆల్?రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు తొలి సెషన్?లోనే బ్రేక్ ఇచ్చాడు. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్?ను తొలి సెషన్?లోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ (18 పరుగులు), బెన్ డకెట్ (23 పరుగులు) ను పెవిలియన్ చేర్చి టీమ్‌ఇండియా డగౌట్?లో జోష్ నింపాడు. దీంతో 50 పరుగులలోపే ఇంగ్లాండ్ రెండు వికెట్లు కోల్పోయింది.డ్రింక్స్ బ్రేక్? వరకు 14వ ఓవర్?లలో ఇంగ్లాండ్ స్కోర్ 39-0. ఇక డ్రింక్స్ బ్రేక్ అనంతరం కెప్టెన్ గిల్, నితీశ్?కు బంతినిచ్చాడు. అయితే రెండో బంతికే డకెట్ ఫోర్ బాదాడు. ఆ తర్వాత బంతికే డకెట్?ను అద్భుత బంతితో నితీశ్ బోల్తా కొట్టించాడు. నితీశ్ వేసిన షార్ట్ బాల్?ను ఆడేందుకు డకెట్ ప్రయత్నించాడు. అది బ్యాట్?కు ఎడ్జ్ అయ్యి కీపర్ రిషబ్ పంత్ చేతిలో పడింది. దీంతో ఇంగ్లాండ్ 43 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. ఇలా జట్టుకు నితీశ్ తొలి బ్రేక్ ఇచ్చాడు.ఇక డకెట్ ఔట్ అవ్వడంతో ఒలీ పోప్ క్రీజులో వచ్చాడు. ఎదుర్కొన్న రెండో బంతిని సింగిల్?గా మాలిచాడు. ఆఖరి బంతికి జాక్ క్రాలీ క్రీజులో ఉన్నాడు. ఈసారి కూడా సింపుల్?గా స్లో డెలివరీ వేశాడు నితీశ్. ఈ బంతి కూడా క్రాలీ బ్యాట్?ను తాకి వికెట్ల వెనుక కీపర్ చేతుల్లో పడింది. అంతే క్రాలీ 43 బంతులాడిన క్రాలీ 18 పరుగుల వ్యక్తిగత స్కోర్?తో పెవిలియన్ చేరాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ డగౌట్ నిశబ్దంగా మారిపోయింది. అలా నాలుగు బంతుల వ్యవధిలో ఇంగ్లాండ్ ఓపెనర్లు ఇద్దరినీ కోల్పోయింది. ప్రస్తుతం 22 ఓవర్లకు ఇంగ్లాండ్ 73-2 స్కోర్ తో ఉంది. క్రీజులో జో రూట్ (19), ఒలీ పోప్ (7) ఉన్నారు. కాగా నితీష్ పెర్ఫార్మెన్స్‌కు ఫిదా అయిన కెప్టెన్ గిల్ మామా అంటూ మరింత ఉత్సాహపరిచాడు. స్టంప్స్ మైక్‌లో రికార్డు అయిన ఆడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. టీమిండియా మరోసారి టాస్ గెలవడంలో విఫలమైంది, ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో ఇది వరుసగా మూడో టాస్ ఓటమి. లార్డ్స్‌లో జరిగిన మూడవ టెస్ట్‌లో, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలి బౌలింగ్ స్పెల్‌ను జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్ దీప్ ప్రారంభించారు. పది ఓవర్ల తర్వాత కూడా వికెట్ రాకపోవడంతో బౌలింగ్ స్పెల్ మార్చారు. నితీష్ రెడ్డిని బౌలింగ్‌కు దించాడు కెప్టెన్ గిల్. కెప్టెన్ తనపై ఉంచి నమ్మకాన్ని నితీష్ ప్రూవ్ చేసుకున్నాడు. మూడో బంతికే డకెట్‌ను అవుట్ చేశాడు. రెండో బంతికి ఫోర్ కట్టిన ఇంగ్లీష్ ఓపెనర్‌ను తర్వాత బంతికే బోల్తా కొట్టించాడు. లెగ్ సైడ్ వేసిన షార్ట్ బంతి రావడంతో దాన్ని కూడా బౌండరిగా మార్చాలని చూశాడు. కానీ అతని ఎత్తు పారలేదు. బంతి డకెట్ గ్లావ్‌కు తగిలి పంత్ చేతికి చిక్కింది. అంతే 23 పరుగులు చేసిన డకెట్ పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. అదే ఓవర్‌లో ఆఖరి బంతికి నితీష్ రెడ్డి మరో మ్యాజిక్ చేశాడు. ఈసారి మరో ఓపెనర్ క్రాలేని అవుట్ చేశాడు. 4 బంతుల వ్యవధిలోనే ఇద్దరు ఓపెనర్లను అవుట్ చేశాడు. బంతిని లూప్ చేయడంతో క్రాలే టెంప్ట్ అయ్యాడు. దీంతో బంతి గ్లోవ్‌ను తాకుతూ స్టంప్స్ వెనుక ఉన్న పంత్ చేతిలో పడింది. దీంతో క్రాలే 18 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. తొలి ఓవర్‌లోని వికెట్లు తీయడంతో టీమిండియా కెప్టెన్ సహా సహచర ఆటగాళ్లంతా నితీష్ రెడ్డిని మరింతగా ప్రోత్సహించారు. తెలుగులో మాట్లాడుతూ శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. ఓ అద్భుతమైన బంతిని చూసి బాగుందిరా మామా అంటూ పొగడటం స్టంప్‌మైక్‌లో రికార్డు అయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో బాగుందిరా మామా అనే హ్యాష్ ట్యాగ్‌తో ట్రెండ్ అవుతోంది. అంతే కాదు వాట్ రా రెడ్డి అనే మాట కూడా బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు ఒకే టీంలో ఉండటంతో వారి వారి భాషల్లో ఉండే ట్రెండీ వర్డ్స్ తరచూ మాట్లాడుతుంటారు క్రికెటర్లు. దీనికి తోడు ఐపీఎల్ రాక కూడా వారిని మరింత లోకలైజ్ చేసింది. ఆయా ఫ్రాంచైజీల కోసం ప్రమోషన్స్ కూడా ఆయా భాషల్లో చేస్తున్నారు. అందుకే ఇలాంటి ట్రెండీ వర్డ్స్‌ను క్రికెటర్లు ఈ మధ్య కాలంలో తరచూ వాడుతున్నారు. ఇప్పుడు నేషనల్ టీమ్‌కు ఆడినప్పుడు కూడా సదరు ఆటగాడిని ప్రోత్సహించేందుకు వారి భాషలోనే చెబుతున్నారు. ఇక్కడ గిల్ చేసింది కూడా అదే. మొన్నటి ఐపీఎల్ వరకు దేశ విదేశ క్రికెటర్లంతా కూడా తగ్గేదేలే అన్న డైలాగ్‌ను, ఆ బాడీ లాంగ్వేజ్‌ను బాగా వాడేశారు. ఐపీఎల్‌లో భారీ స్కోర్ చేసినా మంచి వికెట్లు తీసిన ఈ సిగ్నేచర్ స్టైల్‌లో క్రికెట్ అభిమానులను ఉత్సాహపరిచేవాళ్లు. పుష్ప పాన్ ఇండియా మూవీగా విడుదలైన తర్వాతా ఈ డైలాగ్ బాగా ఫేమస్ అయిపోయింది. విదేశీ క్రికెటర్లు సైతం ఈ డైలాగ్‌తో రీల్స్ చేశారు. గ్రౌండ్‌లో కూడా తగ్గేదేలే అని గడ్డం సవరించి అభిమానుల్లో జోష్ నింపారు.

......

# కుల్దీప్ యాదవ్‌కు మళ్లీ నిరాశే

టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు మళ్లీ నిరాశే ఎదురైంది. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కలేదు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగింది. జస్‌ప్రీత్ బుమ్రా కోసం తొలి రెండు టెస్ట్‌ల్లో విఫలమైన ప్రసిధ్ కృష్ణపై టీమిండియా మేనేజ్‌మెంట్ వేటు వేసింది. వాస్తవానికి ఈ మ్యాచ్‌కు కుల్దీప్ యాదవ్ తీసుకుంటారని ప్రచారం జరిగింది.అతని వేరియేషన్, వికెట్ టేకింగ్ సామర్థ్యం జట్టుకు ఉపయోగపడుతుందని అంతా భావించారు. అంతేకాకుండా తొలి రెండు టెస్ట్‌ల్లో స్పిన్నర్లు దారుణంగా విఫలమయ్యారు. దాంతోనే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్లు సూచించారు.

కానీ టీమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం కుల్దీప్ యాదవ్‌ను పట్టించుకోలేదు. బ్యాటింగ్ డెప్త్ కోసమే వాషింగ్టన్ సుందర్‌ను జట్టులో కొనసాగించింది. అయితే కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడాన్ని నెటిజన్లు, మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు.టాస్ సందర్భంగా శుభ్‌మన్ గిల్ కూడా కుల్దీప్ యాదవ్ గురించి ఏం చెప్పలేదు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో శుభ్‌మన్ గిల్ టాస్ ఓడిపోయాడు. టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని గిల్ తెలిపాడు. 'వాస్తవానికి ఈ ఉదయం నేను కాస్త గందరగోళానికి గురయ్యాను. టాస్ గెలిస్తే ఏం తీసుకోవాలో అర్థం కాలేదు. అయితే నేను ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాడిని. తొలి సెషన్‌లో పిచ్ నుంచి బౌలర్లకు సహకారం ఉంటుంది. గత మ్యాచ్‌లో అందరూ రాణించారు. బౌలర్లు రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఎడ్జ్‌బాస్టన్ వికెట్‌పై 20 వికెట్లు తీయడం సులువైన పనికాదు. మేం ఒకే ఒక్క మార్పుతో బరిలోకి దిగుతున్నాం. ప్రసిధ్ కృష్ణ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా తుది జట్టులోకి వచ్చాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. బుమ్రా కోసం ప్రసిధ్‌ను తుది జట్టులో నుంచి తప్పించాల్సి వచ్చిందన్నాడు.

**తుది జట్లు:**

భారత్ : యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

ఇంగ్లండ్: జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఆలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్(కెప్టెన్), జేమీ స్మిత్(వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్సే, జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్

........

# భారత షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్‌పై సస్పెన్షన్



భారత ప్రముఖ షాట్‌పుట్ క్రీడాకారిణి జాస్మిన్ కౌర్ డోపింగ్ పరీక్షలో విఫలం కావడంతో జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ ఆమెను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. నాడ్ విడుదల చేసిన సస్పెండ్ చేయబడిన క్రీడాకారుల జాబితాలో జాస్మిన్ కౌర్ పేరు కూడా ఉంది. 22 ఏళ్ల జాస్మిన్ కౌర్.. ఈ ఏడాది డెహ్రాడూన్‌లో జరిగిన క్రీడల్లో 15.97 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ త్రోతో బంగారు పతకం సాధించింది. పంజాబ్‌కు చెందిన ఈ క్రీడాకారిణి గత ఏడాది జరిగిన విశ్వవిద్యాలయాల మధ్య పోటీలలో 14.75 మీటర్లు త్రో చేసి రెండో స్థానంలో నిలిచింది. ఆమెకు దగ్గు మందులలో సాధారణంగా కనిపించే టెర్బుటాలినే అనే ఉత్ప్రేరకం డోపింగ్ పరీక్షలో కనుగొనబడింది. ఇదిలా ఉండగా.. 20 ఏళ్ల లోపు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన రెజ్లర్ నితికపై 4 సంవత్సరాల నిషేధం విధించబడింది. ఈ నిషేధం గత ఏడాది మే 28 నుంచి అమల్లోకి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంతో పాటు ఆసియా ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్ రెజ్లర్ రితిక హుడాకు కొన్ని రోజుల క్రితం విధించిన నిషేధాన్ని అనుసరించి, ఇప్పుడు మరో ఇద్దరికి నిషేధం విధించబడింది.రితిక హుడాకు జులై 7న తాత్కాలిక నిషేధం విధించబడింది. ఢిల్లీలో జరిగిన ఎంపిక పోటీల సందర్భంగా నాడా సేకరించిన మూత్ర నమూనాలో డోపింగ్‌కు పాల్పడినట్లు కనుగొనబడటంతో ఈ చర్య తీసుకున్నారు. ఈ వరుస సంఘటనలు భారత క్రీడా ప్రపంచంలో పెద్ద సంచలనం సృష్టించాయి. డోపింగ్ వాడకం పట్ల క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తేల్చి చెప్పారు.

TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana

# సినీ వినోదం



-------

కార్తీ కొత్త సినిమా మార్షల్

తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజిగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ- అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు- మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వెల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లొకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.


--------

## విజయ్ సేతుపతి..

మూవీ తెలుగులో సార్ మేడమ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసు కురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

---------------



--------

## రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు- తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు- సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్ఓవర్ ఇవ్వనున్నట్లు- టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు-డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు-న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ- పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

## బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

### రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో - ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ-' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.

---------


## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం -ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది. రొటీన్ ప్రేమ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉంది.

## పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

### ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ-వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు-కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది.తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు- తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ- మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక మేనని, ఆమె బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అభిమానులు నమ్ముతున్నారు.అ యితే ఈ ఒక్క సినిమా మిస్ అయినా, పూజా చేతిలో ప్రస్తుతం రజనీకాంత్, విజయ్, రాఘవ లారెన్స్ లాంటి స్టార్ హీరోలతో భారీ ప్రాజెక్టులు చేస్తుంది. ప్రస్తుతం షూటింగ్‌లతో బిజీగా ఉన్న పూజా, త్వరలోనే మళ్లీ ఫాంలోకి వస్తారని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



Printed. Published and 0wndn by: JERIPOTHULA SAMPATH,PRINTED AT SRI BALAJI, H.NO: 4-485, TILAK ROAD, DIST: KARIMNAGAR-505 001( TELANGANA) PUBLISHED AT H.NO: 3-6-307, SUBHASH NAGAR, KARIMNAGAR, MDL, DIST: KARIMANAGR-505 001(T.S), EDITOR: JARIPOTHULA SAMPATH ,RNI,NO.APTEL/2012/53127 CELL:9912758107 Email:telanganavani1@gmail.com